1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం సెప్టెంబర్ 15, 2024 www.navatelangana.com

మహిళా డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలు

నవతెలంగాణ -దేవరకొండ



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు.కళాశాల బీకాం విద్యార్థినులు మరియు అధ్యాపకులు వివిధ రకాల పదార్థాలు (వంటలు) రుచికరంగా తయారు చేసి. వారి యొక్క నైపుణ్యం చాటారు. ప్రతి సంవత్సరం కళాశాల విద్యార్థినులు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తా రని కళాశాల ప్రిన్సిపల్ ఎన్. శ్వేత, వైస్ ప్రిన్సిపల్ డి.స్వాతి. తెలిపారు.

రైతు కథల పై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్న రైతుబిడ్డ

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ నివాసి అయిన కుక్కల కార్తీక్ ఖమ్మం ఎస్ ఆర్ బిజియంఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తూ సన్ రైస్ యూనివర్సిటీ రాజస్థాన్ నుండి డాక్టరేట్ పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ మమ్మద్ జకీరుల్లా తెలిపారు. ప్రపంచ ప్రతిష్టాత్మకమైన ఆంధ్రా విశ్వ విద్యాలయం, విశాఖపట్టణం ప్రొఫెసర్ అయిన గజ్జా యోహన్ బాబు పర్యవేక్షణలో " రైతు కథలలో సామాజిక దృక్పథం అనుశీలన" అను అంశం పై పరిశోధక గ్రంథాన్ని సమర్పించి నందుకు గాను డాక్టరేట్ పొందారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రభుత్వ విద్యా సంస్థలలోనే విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం పట్ల కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందనలు తెలిపారు.

అసంపూర్తిగా ...
అమ్మ ఆదర్శ పాఠశాల పనులు

- పనుల్లో నాణ్యత నిల్
- పర్యవేక్షించని అధికారులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మఆదర్శపాఠశాల పథకం కిందచేపట్టిన పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా 35 పాఠశాలలు ఎంపికయ్యాయి. జెడ్పిహెచ్ఎస్ చలకుర్తి, తుంగతుర్తి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిల్ కాలనీ, ప్రాథమిక పాఠశాల పైలాన్, కొత్త లూరు,తమడపల్లి, తూర్పుపూలగూడెం, ఏనేమీది గూడెం, వెల్మ గూడెం, పినవూర, ఊరబావి తండా, నీమా నాయక్‌తండా, పొట్టివాని తండా, పడమటి పూలగూడెం, నాయినవానికుంట, నాయినవానికుంట తండా, కాంసానిగూడెం, కుంకుడు చెట్టు తండా, యర్రకుంట తండా, బట్టుగూడెం, జెడ్పి హెచ్ ఎస్ పులిచర్ల, చింతపల్లి, పోలే పల్లి, జెడ్పిహెచ్ ఎస్ పెద్దవూర, పెద్దగూడెం,ప్రాథమిక పాఠశాల పెద్దవూర, కస్తూరీ భాగాంధీ పాఠశాల, జెడ్పి హెచ్ ఎస్ వెల్మగూడెం, బెట్టేల తండా, జెడ్పి హెచ్ ఎస్ పెద్దగూడెం, పుల్యాతండా, బోనూతల, కటికర్ల గూడెం, గాంధీ బజారు హిల్ కాలనీ, గర్నెకుంట, బాసోని బావి తండ, పాఠశాలలు ఎంపిక అయ్యాయి. అందులో గ్రౌండ్ లేని పాఠశాలలు 9 ఉండగా అపాఠశాలాల్లో పనులు నిలిచి పోయాయి. మిగిలిన 26 పాఠశాలల్లో ఎంపికైన ప్రతి పాఠశాలకూ పనుల బట్టి నిధులను మంజూరు చేసింది.



నాణ్యతలేని పనులు

మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల మౌళిక సదుపాయాల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించింది. వాటితో మరుగు దొడ్ల మరమ్మతులు తాగునీటి సౌకర్యం, ఫ్యాన్‌లు, లైట్లు వంటి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు పనులు మాత్రం పూర్తి కాలేదు.నాయినవానికుంట పాఠశాల పనులు నాణ్యత లేకుండా నామ మాత్రంగా చేపడుతున్నారు.బ్రాండెడ్ లేని సిమెంట్, నాణ్యతలేని ఇసుక, పర్యవేక్షణలేని పనులు చేపడుతున్నా అధికారులు ఎవరు పరిశీలించడం లేదు. సంబంధిత, ఎంఈఓ, ఏఈ, కాంట్రాక్టర్ లలో ఎవరో ఒకరు దగ్గరఉండి పనులు చేయించాల్సి ఉండగా అవేమి పట్టించుకోవడం లేదు. పాఠశాల లోపల కరెంటుపని కూడా పాత వాటినే సరి చేశారు.అంతేగాక స్కూల్ వద్ద మిషన్ భగీరథ మినీ ట్యాంక్ పక్కన గుంతతీసి అందులో గూనలువేసి అందులోకి మిషన్ భగీరథ పైపు లైన్ కలిపారు. అక్కడినుంచి పైన ఉన్న ట్యాంక్ లోకి మోటార్‌తో పంపింగ్ చేస్తారు. అంతవరకు బాగానే వుంది కానీ మిషన్ భగీరద నీళ్ల రాకపోతే ఎలా, నాలుగైదు రోజులు ఒక్కోసారి వారం రోజులు వరకు నీళు రావు అప్పుడు పరిస్థితి ఏంటంటున్నారు. స్కూల్ ముందు ఉన్న చేతిపంపు పనిచేయడంలేదు. అందులో పైపులు తీసేసి మోటార్ బిగిస్తే ఎప్పుడైనా నీళ్ల ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు.

ఇంకా వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి-ఎంఈఓ తరి రాము

ఇప్పటికే చాలా పాఠశాలల్లో మౌలిక పనులు పూర్తి అయ్యాయి. ఇంకో వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల, తాగునీటి సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, భవనాల మరమ్మత్తులు పూర్తి చేస్తాం. విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ను ఆమోదించాలని, పర్యావరణ, అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, రైతు సంఘం జిల్లా నాయకులు మల్గ యాదయ్య డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించాలని, పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండోవ రోజు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నిర్మలకు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల పరిధిలో సుమారు3.41 వేల ఎకరాల ఆయ కట్టును స్థిరీకరించారన్నారు. సింగరాజుపల్లి, గొట్టిముక్కుల,చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్న గూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నది గాని గత ప్రభుత్వం డీపీఆర్ ను ఆమోదించలేదన్నారు. పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయలేదని దీంతో ఈ ప్రాజెక్టుల విషయంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదన్నారు. మునుగోడు, దేవరకొండ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తరహా మా ప్రాంతాల కూడా అన్ని అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చేస్తున్న న్యాయమైన పోరాటాలకు బహుజన సమాజ్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులుసంపూర్ణంగా మద్దతు పలికారు.ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, నారపాక అంజిమాదిగ,బీఎస్పీ జిల్లా నాయకులుసామ్రాట్ కిరణ్, బీఎస్పీ నాంపల్లి మండల అధ్యక్షులు పూదరి ధనుంజన్, ఆ పార్టీ చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, ఆ పార్టీ చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, బిఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,అన్నేపాక శంకర్,సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ కాలాపు అంజయ్య, గాలింక నరేష్, నవీన్,వెంకన్న,సుమన్, వెంకన్న, గాలింక శ్రీను, సోమనగొని బిక్షంతదితరులు పాల్గొన్నారు.

ఏకశిలలో అట్టహాసంగా ...
సీబీఎస్ఈ క్లస్టర్ సెవెంత్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

- ప్రారంభించిన ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో గలఏకశిలా అడ్వాన్సు లెర్నింగ్ పాఠశాలలో సీబీఎస్ ఈ క్లస్టర్ సెవెంత్ అథ్లెటిక్ పోటీలు ప్రారంభమయ్యాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుమారు 300 లకు పైగా పాఠశాలలు పాల్గొననున్న ఈ అథ్లెటిక్స్ పోటీలను ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్ ప్రారంభించారు. సెప్టెంబర్ 14 నుంచి 19 వరకు ఈ అథ్లెటి క్స్ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి శిక్షణ పొంది సాధన చేసి ఈ పోటీలో పాల్గొనడానికి విద్యార్థులు వచ్చారని ఇది వారి అంకిత భావానికి వేదిక అని తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యానికే కాదు మానసికోల్లాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. ఏకశిలా విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సుమారు 9 వేల మంది విద్యార్థులు పాల్గొననున్న ఈ పోటీలు సీబీఎస్ ఈ తరపున పాఠశాల పోటీలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. మా విద్యాసంస్థల్లో విద్యతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యత కల్పించి అంతే విధంగా వనరులను కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్ గౌరు సువిజా రెడ్డి , గౌరు జయ భరత్ రెడ్డి, గౌరు రిషిక్ రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సనుప్ నాయర్ అకాడమిక్ ఇంచార్జ్ శాలిని నాయర్, తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దారి తప్పిన గురువులు..!

- విధులకు డుమ్మా కొట్టి దావత్‌కు పోయిన 11 మంది లెక్చరర్లు
- నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ బాలుర జూనియర్ కళాశాల లెక్చరర్ల నిర్వాకం
- ప్రిన్సిపాల్‌ని నిలదీసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సమాజంలో గురువులకు ఎంతో గొప్ప స్థానం ఉంది. పిల్లలను తల్లిదండ్రులు కనీపెంచినప్పటికీ.. వారికి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో గొప్ప స్థానానికి చేరేలా చేసేది గురువులు మాత్రమే. అందుకే మాతృదేవోభవ.. పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ అంటారు. విద్యార్థులు దారి తప్పితే వారిని సన్మార్గంలో నడిపించే గురువులు వారే దారి తప్పితే ఇక విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమే. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన కొంతమంది గురువులు ప్రస్తుతం దారి తప్పుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాలకు చెందిన 11 మంది లెక్చరర్లు సెలవులు పెట్టకుండా మూకుమ్మడిగా విధులకు డుమ్మా కొట్టారు. ఇటీవల కళాశాలలో పనిచేసిన ఒక లెక్చరర్ తండ్రి దినాలు ఉండడంతో శనివారం రోజు 11 మంది లెక్చరర్లు ఎలాంటి అనుమతి లేకుండానే విధులకు డుమ్మా కొట్టారు. కళాశాలలో మొత్తం 39 మంది లెక్చరర్లు విధులు నిర్వహిస్తుండగా 11 మంది విధులకు హాజరు కాకపోవడంతో కళాశాలకు హాజరైన విద్యార్థులు పాఠాలు చెప్పే లెక్చరర్లు లేక ఉసూరుమంటూ ఇండ్లకు తిరిగి వెళ్లిపోయారు. విద్యార్థుల ఫిర్యాదుతో కళాశాలకు చేరుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాల ప్రిన్సిపల్ ఎం సి రాకేంద్‌కుమార్‌ను కలిసి లెక్చరర్ల మూకుమ్మడి దుమ్మాలపై వివరణ అడిగారు. విద్యార్థి సంఘ నాయకుల ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రిన్సిపల్ రాకేంద్ కుమార్ 11 మంది లెక్చరర్లు సిఎల్ పెట్టి వెళ్లారని చెప్పారు. ఈ మాటలను నమ్మని విద్యార్థి సంఘ నాయకులు తమకు హాజరు రిజిస్టర్ చూపించాలని కోరగా ప్రిన్సిపల్ అంగీకరించలేదు. దీంతో ఆగ్రహించిన విద్యార్థి సంఘం నాయకులు విధుల కు సెలవు చీటీలు పెట్టకుండా డుమ్మా కొట్టిన 11 మంది లెక్చరర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాల పరిస్థితి ఏంటని ప్రజా సంఘాలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, ప్రశ్నిస్తున్నాయి. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలలు అంటే ఇంతటిచ్చిట చూపా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేద విద్యార్థులు అంటే పట్టింపు ఉండదా అంటూ మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



మంత్రి కుమారుని స్మారకార్థం నడుస్తున్న కళాశాలలో దుస్థితి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ స్మారకార్థం నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎంతో వ్యయం చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నారు. అయినా కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లు ఏమాత్రం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పకుండా తమ ఇష్టా రీతిలో నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కళాశాల పక్కనే జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి కార్యాలయం కూడా ఉండడం మరో విశేషం. కనీసం అధికారులు తనిఖీ చేస్తారన్న భయం లేకుండా అధ్యాపకులు మూకుమ్మడిగా విధులకు గైర్హాజరు కావడం పట్ల అనేక విమర్శలు వస్తున్నాయి. అధికారులు కళాశాలలో జరిగిన వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఫోన్ ద్వారా చెప్పారు...
ఎంసీ. రాకేంద్ కుమార్ (ప్రిన్సిపల్, కోమటిరెడ్డి ప్రతీక్ బాలుర జూనియర్ కళాశాల)

శుక్రవారం రోజు 11 మంది లెక్చరర్లు విధులకు హాజరు కాకపోవడం వాస్తవమేనని కోమటిరెడ్డి ప్రతీక్ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాకేంద్ కుమార్ చెప్పారు. వారంతా సిఎల్ పెట్టారని తెలిపారు. లెక్చరర్లు వాళ్ళకున్న అవసరాన్ని, ఒత్తిడిని బట్టి ఫోన్ ద్వారా సెలవు కావాలని చెప్పారు.కళాశాలలో ఒకేసారి 11 మంది లెక్చరర్ లకు సిఎల్ ఎలా మంజూరు చేశారని ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పలేకపోయారు.

జెడికి నివేదిక పంపిస్తా...
దస్రు నాయక్ (జిల్లా ఇంటర్మీడియట్ అధికారి)

విషయం నాకు కూడా తెలిసింది. రేపు, ఎల్లుండి సెలవు ఉంది. సెలవు అనంతరం పూర్తి వివరాలు కనుక్కొని జెడికి నివేదిక పంపిస్తాం.

టిప్పర్‌ను ఢీకొట్టిన అంబులెన్స్

- ఒకరు మృతి,ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ- మిర్యాలగూడ రురల్:

అజాగ్రత్త తో టిప్పర్ నడిరోడ్డుపై నిలిపి ఉంచడం వల్ల వెనకనుంచి వచ్చిన అంబులెన్స్ గట్టిగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం తెల్లవారుజామున మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...హైదరాబాద్‌కు చెందిన సునీత గతవారం రోజుల క్రితం నెల్లూరు బంధువుల ఇంటికి వెళ్లింది. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో డయాలసిస్ కోసం చొక్కా శివకుమార్, సుబ్బమ్మ, కొండేటి సునీల్ తో కలిసి అంబులెన్స్ లో డ్రైవర్ తో కలిపి మొత్తం ఐదుగురు నెల్లూరు నుంచి హైదరాబాదుకు బయలుదేరారు. మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలోకి రాగానే అజాగ్రత్తగా టిప్పర్ ను నడిరోడ్డుపై నిలిపి ఉంచడంతో అంబులెన్స్ ఢీకొట్టింది. దీంతో నెల్లూరుకు చెందిన అంబులెన్స్ డ్రైవర్ రాకేష్ (24) అక్కడికక్కడే మృతి చెందగా, డయాలసిస్ పేషెంట్ సునీతకు బలమైన గాయాలు కావడంతో హైదరాబాద్ తరలించి, మిగిలిన వారిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అంబులెన్సును బయటకు తీయడం కోసం జెసిబి ఉపయోగించినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు నేండు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



గణపతి మండపాల వద్ద ఎమ్మెల్యే వీరేశం పూజలు

నవతెలంగాణ-నకిరేకల్



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాల వద్ద శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని గణనాథుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రాఘవరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

స్వల్ప అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డిని శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

దాతలు ముందుకు రావడం అభినందనీయం : ఎంఈఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల భివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి బాలాజీనాయక్ పేర్కొన్నారు.శనివారం విజ్ఞాన ప్రచురణలు.. నెల్లూరు అను స్వచ్ఛంద సంస్థ చే 38 వేల రూపాయలు విలువగల 365 లైబ్రరీ పుస్తకాలు పాఠశాలకు అందించిన సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టాలెంట్ టెస్టులో 10వ తరగతి విద్యార్థిని ఎస్ లేపాక్షి ప్రథమ స్థానం పొందారని, రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు పాఠశాల నుండి ఏకాంబేశ్వరి, ఎస్.కె అలీరా, శృతి, దోహిత, జ్యోత్స్న, భాగ్యశీలు ఎంపిక కాబడినారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల అభిమానం పొందిన గొప్ప నాయకుడు ఏచూరి



త్రిపురారం

నవతెలంగాణ-త్రిపురారం

రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికై ఉత్తమ ఉత్తమ పార్లమెంటరీ నాయకుడిగా అవార్డు అందుకుని అన్ని రాజకీయ పార్టీల అభిమానం పొందిన గొప్పనాయకుడు ఏచూరి అని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.ఆనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "దేశంలో కార్మికుల సమస్యలపై అనేక సందర్భాలలో కార్మిక చట్టాలు ,కనీస వేతనాలు అనేక అంశాలపై పార్లమెంటులో గలం ఎత్తి సమస్యల పరిష్కారానికి దారి చూపిన ఆయన కార్మిక పక్షపాతిఅన్నారు. ఎమర్జెన్సీ కాలంలో జైలు జీవితం అనుభవించి ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన జెండాను దించకుండా తుది శ్వాస వరకు పార్టీకి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. మరణం అనంతరం ఆయన శరీరాన్ని విద్యార్థుల పరిశోధనల కోసం మెడికల్ కాలేజీకి అప్పజెప్పారన్నారు. ప్రపంచ దేశాల అభిమానం పొందిన గొప్ప కమ్యూనిస్టు మేధావి ఏచూరి మన మధ్య లేకపోయినా వారు చూపిన ఆశయ సాధన కోసం నిరంతరం పని చేయడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చేగోని సీతారాములు, మండల కార్యదర్శి దైద శ్రీను, మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, గోగుల సిద్దయ్య ,సిహెచ్ లక్ష్మయ్య, సిహెచ్ అంజయ్య, సిహెచ్ రామచంద్రు,ఎస్ కే జానీ, ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండకలెక్టరేట్

సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు : ఎండి.సలీం

నల్లగొండకలెక్టరేట్: ఎస్ఎఫ్ఐ జాతీయ పూర్వ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరనిలోటని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ఎండి.సలీం అన్నారు. శనివారంజిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో సంతాప సభ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం విద్యార్థి ఉద్యమానికి భారత దేశ వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఏచూరి చిన్న తనం నుంచే వామపక్ష ఉద్యమాల్లో చాలా చురుకుగా పని చేసేవారు అని ఏచూరి కి నల్లగొండ జిల్లా తో చాలా సంబంధాలు కూడా వున్నాయన్నారు. దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందదన్నారు. వారి మరణానికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, స్పందన, అంజలి, మౌనిక, కల్పన రాధిక స్వప్న మమతా, మానస పూజ , తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల

చిట్యాల: కమ్యూనిస్ట్ ఉద్యమ సారథి, సీపీఐ(ఎం) జాతీయప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయం అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శనివారం ౦ జరిగిన సీతారాం ఏచూరి సంతాప సభలో వారు మాట్లాడారు.విద్యార్థి సంఘం నాయకుడిగా రాజకీయ ప్రవేశం చేసిన ఏచూరి,అనతి కాలంలోనే స్థాయిలో జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు లడే రాములు,గ్రామ శాఖ కార్యదర్శి కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, వెంకటేష్, రుద్రారపు బిక్షం, మామిడి గణేష్, లింగయ్య , శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీపీఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేష్ ,మాట్లాడుతూ ఏచూరి మరణం విద్యార్థి లోకానికి ఈ దేశానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమం లో షేక్ జానీ, గోపి, బ్రమ్మి, నవీన్ రెడ్డి గౌతమ్, సిరి, మనీషా రోజా సరిత తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి : సీతారాం ఏచూరి మరణం భారతదేశానికి, సీపీఐ(ఎం)కి,ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై జోహార్ లాల్ నెహ్రూ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎన్నికయ్యారని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ నిర్వహిస్తే దానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జేఎన్ యు విద్యార్థి సంఘం నాయకుడిగా వరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య, దండు రవి, బొల్లెదు సైదులు, మిర్యాల రాములు,అర్థం శ్రీను, మహ్మద్ అలీ, వేణు, నరేష్ మాడగొని సైదులు తదితరు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సీతారాం ఏచూరి మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు అని ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రమటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించినట్టు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి శాఖ కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, ఆర్. సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకుడు అందుగుల కేశవులు, ఆర కంటి ఆంజనేయులు, యాదయ్య, వెంకటయ్య, మహేష్, ఆయాబ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి

రోడ్డుపై గుంతలను పూడ్చిన యూత్ సభ్యులు



- ఎమ్మెల్యే గారూ జర పట్టించుకోండి

నవతెలంగాణ-కోదాడరూరల్

తమ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా ఉండడంతో విసుగు చెందిన యువకులు పలుగు పారా పట్టి గుంతలను శనివారం పూడ్చారు. కోదాడ నుండి కట్టకొమ్ముగూడెం వెళ్లే రహదారి గుంతలమయంగా ఉండడంతో వాహనదారులలోనికి ఇబ్బందులు పడుతున్నారు. కట్ట కొమ్ముగూడెం గ్రామానికి చెందిన గణేష్ యూత్ కమిటీ సభ్యులు గుంతలను పూడ్చారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లదని ఆరోపించారు. ఇటీవల పట్టణానికి చెందిన పలువురు వార్డు కౌన్సిలర్లు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారని పలువురు చర్చించుకుంటున్నారు.అధికారులు స్పందించి రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని యూత్ సభ్యులు, గ్రామస్తులు పట్టణవాసులు కోరుతున్నారు.

వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలి

నవతెలంగాణ-కోదాడటౌన్



వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోదాడ మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, వంటిపులి వెంకటేశ్ కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని 29వ వార్డులో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాల మేరకు ఇటీవల వచ్చిన వరదలతో ఇండ్లు మునిగి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు స్థానిక కౌన్సిలర్ వంటి పులి రమా శ్రీనివాస్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని గడప, గడపకు తిరిగి బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, ఒంటిపులి వెంకటేశ్,కౌన్సిలర్ వంటిపులి రమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం...



సూర్యాపేట

- మాజీమంత్రి దామోదర్ రెడ్డి
- వేలాది కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘనంగా దామన్న పుట్టినరోజు వేడుకలు
- నియోజకవర్గ ప్రజలతో నిండిన రెడ్ హౌస్
- అంబరాన్నంటిన సంబరాలు
- బాణా సంచా మోతలు, బెలూన్‌ల ఎగురవేతలతో సందడి చేసిన కార్యకర్తలు.

నవతెలంగాణ-సూర్యాపేట

కార్యకర్తలే నా బలం, బలగం అని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెడ్ హౌస్ లో తన పుట్టినరోజు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన కేకు కట్ చేసి మాట్లాడారు.వేలాదిగా తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపినందుకు ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కార్యకర్తలు నిర్వహించిన సంబురాలు అంబరాన్ని అంటాయి. అందులో భాగంగా సెప్టెంబర్ 14 అంటే కాంగ్రెస్ కార్యకర్తలకు పండుగతో సమానం కావడంతో అభిమాన నాయకుడు నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను రెడ్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కేకుల కటింగులు, అన్న దానాలు, విద్యార్థులకు పుస్తకాల, పెన్నుల పంపిణీ, అనాధ శరణాలయాలకు బియ్యం, నిత్యావసర వస్తువుల పంపిణీ, వరద బాధితులకు సబ్బులు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టి రెడ్‌హౌస్‌కు విచ్చేసి తమ అభిమాన నాయకునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, వేనారెడ్డి, పోతు భాస్కర్ లతో కలిసి దామన్న కేకుకట్ చేశారు. అనంతరం కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు.

సూర్యాపేట : మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక రెడ్ హౌస్ కార్యాలయంలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో అభిమానులు పెద్ద ఎత్తున కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తదనంతరం దామోదర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్, 19వ వార్డ్ ఇన్చార్జి షేక్ గౌస్ ఆధ్వర్యంలో పట్టణంలోనీ ఖమ్మం రోడ్డులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణంలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నాయకుడంటే ప్రజల మనసును గెలుచుకోవాలని, ఆస్తులను పెంచుకోవడానికి దామోదర్ రెడ్డి రాజకీయాల్లోకి రాలేదని సేవ దృక్పథంతో ముందుకు వెళ్లే వ్యక్తి అని పేర్కొన్నారు. భగవంతుని అశీసులు మా నాయకుడిపై మెండుగా ఉండాలని నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించి ప్రజలకు మరెంతో చేయుతనివ్వాలని పట్టణ ప్రజల పక్షాన కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజద్ అలి, అబూబకర్ సిద్దిక్, ఇస్రార్ అహ్మద్, మున్నా ఇస్మాయిల్, నీడ్స్ సాదిక్, తాడి ప్రభాకర్, కనుకు రాంబాబు, అబ్బాస్, ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పశువుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేశాడు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య గౌడ్, నాయకులు, యువకులు, పసుల రవి యాదవ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్, నారగాని ఏక స్వామి, జలగం గౌతమ్, కొంగల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట

మద్దిరాల : మాజీ మంత్రి, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న యాదవ్,బొబ్బిలి వెంకన్న మండల సేవాదళ్ అధ్యక్షుడు వల్లపు రమేష్ పాల్గొన్నారు.



చివ్వెంల : నిత్యం ప్రజా సమస్యలపై వినూత్నంగా స్పందించే సమున్నతమైన గుణం జనహృదయ నేతగా నిత్యం మమ్ములను వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరపడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వెన్న మధుకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చింతమల్ల రమేష్, గ్రామ శాఖ ఎలక నర్సిరెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు జాఫర్, మండల సీనియర్ నాయకులు సమ్మయ్య, కొనతం అప్పిరెడ్డి ,కందుల నర్సిరెడ్డి ,కొనతం వెంకటరెడ్డి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిపెల్లి వెంకయ్య జీవితం స్ఫూర్తిదాయకం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ఎందరో పుడతారు, చనిపోతారు కానీ ప్రజల కోసం పనిచేసిన వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మర్రిపెల్లి వెంకయ్య జీవితం స్ఫూర్తి దాయకమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని చీదెళ్ల గ్రామంలో శనివారం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మర్రిపెల్లి వెంకయ్య సంతాపసభలో ఆయన మాట్లాడారు. అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మర్రిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు. చదువు లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూ..చ తప్పకుండా అమలు చేశారన్నారు. గ్రామంలో అనేక నిర్బంధాలు, ఆటంకాలు, శత్రువుల దాడులు వచ్చిన వాటిని తిప్పి కొట్టడంలో వెంకయ్య ముందు ఉండేవాడన్నారు.శత్రువుల బారి నుండి కమ్యూనిస్టు పార్టీని, కార్యకర్తలను కాపాడడంలో వెంకయ్య చూపిన తెగువ మరువలేనిదన్నారు. గ్రామంలో దొరలు, భూస్వాములు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరలకు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని పేర్కొన్నారు.భూస్వాములు మరిపెల్లి వెంకయ్యపై అనేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన అదరకుండా జైలు జీవితాన్ని గడిపారని తెలిపారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకటరాములు, తప్పెట్ల స్కైలాబ్ బాబులు మాట్లాడుతూ తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు మరిపెల్లి వెంకయ్య అన్నారు. తన కుటుంబాన్ని మొత్తం కమ్యూనిస్టు పార్టీలో ఉంచడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. తన పెద్ద బిడ్డకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పేరు, తన కుమారుడికి కమ్యూనిస్టు యోధుడు కొండపల్లి సీతారాములు పేర్లు పెట్టారన్నారు.ఈ సందర్భంగా మర్రిపెల్లి వెంకయ్య స్మృతి గీతాలను మల్లు నాగార్జునరెడ్డి ఆవిష్కరించారు.ఈ సంతాప సభలో ప్రజా నాట్యమండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,ధనియాకుల శ్రీకాంత్, పులుసు సత్యం, మిట్టగడుపుల ముత్యాలు, కందాల శంకర్‌రెడ్డి, చినపంగ నర్సయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్‌నాయక్, పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మునగాల మండల కార్యదర్శి చందా చంద్రయ్య, గ్రామ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్‌రెడ్డి, నాయకులు కొండమీది రాములు, జంపాల స్వరాజ్యం, ధనియాకుల శ్రీను, పిచ్చమ్మ, పాల్గొన్నారు.

ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

నవతెలంగాణ-తుంగతుర్తి



సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి, పార్టీకి పీడిత, కార్మిక, కర్షక వర్గాలకు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏచూరి సంతాప సభ నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ఈ మేరకు ప్రపంచ శాంతికి విశేష కృషి చేసిన సీతారాం ఏచూరి మరణం శాంతి ఉద్యమాలకే కాకుండా, పేద ప్రజలు వామపక్ష వాదులకు తీరనిలోటని తెలిపారు. ప్రపంచంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై పూర్తి అవగాహన కలిగిన గొప్ప మేధావి సీతారాం ఏచూరి అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు పనిచేసిన ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, తాటి విజయమ్మ, ఓరుగంటి అంతయ్య, పల్లా సుదర్శన్, పాలబిందెల జానయ్య, యాదగిరి, మేడే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పోరాట చరిత్ర యువతకు ఆదర్శనీయమని ఆ పార్టీమండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనంతరం ఆయన మాట్లాడుతూ ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టులకు ఆదర్శవంతమైన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ అనంతుల రాఘవులు గౌడ్, మండల నాయకులు బొజ్జ శ్రీనివాస్ ,సామ వెంకట్ రెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,సామ సురేందర్‌రెడ్డి ,తొట్ల లింగయ్య ,బాణాల విజయ రెడ్డి ,ఉప్పుల వెంకన్న, గునిగంటి లింగయ్య ,బత్తుల తిరుమలేశు , జటంగి ప్రవీణ్ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలి

- మాడుగుల నవీన్ కుమార్
- వ్యవసాయ మార్కెట్లో ని వినాయక విగ్రహం వద్ద అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-సూర్యాపేట



విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని అడ్తీ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రెటరీ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాడుగుల నవీన్ కుమార్ అన్నారు.శనివారం స్థానిక నూతన వ్యవసాయ మార్కెట్ లో గణేష్ 12వ వార్షికోత్సవం సందర్భంగా దాతలు పైడిమర్రి రమేష్, సువర్ణ , కక్కిరేణి శ్రీనివాస్, మాడుగుల ప్రవీణ్ కుమార్, సతీష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 12 సంవత్సరాలుగా దేదీప్యమానంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహా జ్యోతి ప్రజ్వలన కూడా నిర్వహించినట్లు చెప్పారు. అన్నదాన మహాదానమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అడ్తీ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రెటరీ మాడుగుల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వ్యవసాయ మార్కెట్లో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి శ్రీశైలం, బి శరత్, బి నాగరాజు, వి సురేష్, పి శ్రీనివాస్, జి రామారావు, అయ్యప్ప, శ్రవణ్, రవికుమార్, ఎం సాదయ్య, నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, సిహెచ్ వెంకన్న, శివ పాల్గొన్నారు.

పంట పొలాలను కాపాడాలి

- కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు
- ఎండుతున్న వరిపంటలు

నవతెలంగాణ-కోదాడరూరల్



వరదల దాటికి అనేక పొలాలు మేటలు పెట్టాయి చాలా వరకు కొట్టుకొని పోయాయి కానీ ఉన్న పంటలకు నీరు, విద్యుత్ లేక ఎండిపోతున్నాయి.ఆ పంట పొలాలనన్న కాపాడాలి అని రైతులు కోరుకుంటున్నారు.సాగర్ ఎడమ కాలువ తెగిన గండ్లు పూడ్చిఎడమ కాలువకు నీటిని వదలాలని రైతులు కోరుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు వరదదాటికి కొట్టుకుని పోగా మరికొన్ని పంటలు కళ్ళముందలనే ఎండుతున్నాయి.అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించి సాగర్ నీటిని వదలాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్ కోతలతో ఇబ్బందులు, అన్నెం అంజిరెడ్డి-రామలక్ష్మిపురం రైతు

బావులలో బోర్లలో ఉన్న నీటిని తోడుకొని పంటలు పండించుకోవడానికి విద్యుత్ అంతరాయంతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యుత్ కోతలు పెట్టకుండా చూడాలి. సాగర్ నీటిని కూడా వదిలేలా చూడాలి.

తెలంగాణ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

నవతెలంగాణ-కోదాడరూరల్



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పేదల కోసం పేద ప్రజల కోసం జరిగిందని ఉద్యమం ఒక దిక్సూచిగా వెలుగొనిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు,పట్టణ కార్యదర్శి ఎం. ముత్యాలు అన్నారు. శనివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఎతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సూర్యనారాయణ సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగపోరాటం భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని బాంచన్ దొర నీ కాళ్ల మొక్కుతా అన్న ధరోని బంధువుకు పట్టించిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటానికి దక్కిందన్నారు. నైజాం నవాబుని గద్దె దింపే వరకు పోరాడి పేద ప్రజలకు విముక్తి కలిగించిందని వారన్నారు. భూస్వామ్య పెట్టుబడిదారుల గడిలు పగలగొట్టి సాయుధ పోరాట బలగాలు వారి భూములను ఆక్రమించుకొని ఆ భూమిలో పండిన పంటలను పేదవారికి పంచిపెట్టేవారని వారన్నారు. దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం లాంటి ఎంతోమంది తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన వారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ముందుకు పోయేందుకు యువ నాయకత్వం ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జట్టుకొండ బసవయ్య,అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు కుక్కడపు నలిని ,దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, శాఖ కార్యదర్శి సీహెచ్.బీమయ్య, గంట నాగరాజు, జి మరియన్న, భూచక్రం పాపాచారి,ప్రభాకర్, రమేష్, వెంకన్న, పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని 11 వవార్డు రాయనీగూడెం ప్రాథమిక పాఠశాలలో మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయినిగూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్గూరి వెంకటేశం, యలగబోయిన మధు యాదవ్, ఎల్గూరి వీరయ్యగౌడ్, కొప్పుల రాంరెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తంగల రజనీకాంత్ రెడ్డి, కొప్పుల రాంరెడ్డి, జంగిలి సైదులు, ఎల్గూరి వినోద కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌డీఆర్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలి

- సూర్యాపేట డిసిసి ఉపాధ్యక్షులు, టూవీలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య రాము యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామివారిని వేడుకున్నట్లు సూర్యాపేట డీసీసీ ఉపాధ్యక్షులు, టూవీలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య రాము యాదవ్ అన్నారు. ఆర్‌డీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక 24వ వార్డులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దామోదర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా వార్డులో మూడు చోట్ల విగ్రహాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆర్‌డీఆర్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకులు దామన్న అని అన్నారు. వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. వార్డులో ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ చెరుకు రాము, వార్డు అధ్యక్షులు నలమాల సైదులుయాదవ్, గౌరవ సలహాదారు నారాయణ చారి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



భూమి కోసం, భుక్తి కోసం నైజాం దొరల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డ మీద ఎర్రజెండా నాయకత్వంలో నడిచిన సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా భూములు పంచి, గ్రామ స్వరాజ్యాలు నిర్మించి 12 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత ఎర్ర జెండాకు ఉందని అలాంటి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలంలోని గాజుల మల్కాపురం, చీదేళ్ళ గ్రామంలో సాయుధ పోరాట యోధుల స్మారక స్తూపాలకు ఎర్రజెండా పూల దండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఎర్రజెండా పట్టి వెట్టిని తుంచి, పేదలకు భూమిని పంచి, స్వేచ్ఛను పీల్చి, గ్రామ స్వరాజ్యాలు నిర్మించి భూస్వాముల తరిమి కొట్టిన జెండా ఎర్రజెండా అని కొనియాడారు. నాటి నుంచి నేటి వరకు ప్రపంచ వ్యాపితంగా సామ్రాజ్యవాద, పెట్టుబడి దేశాలను మట్టి కరిపించి సోషలిస్టు వ్యవస్థను నిర్మించిన ఖ్యాతి కమ్యూనిస్టులదని, మండలంలో ఎందరో అమరవీరుల స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి రనపంగ క్రిష్ణ, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, ధనియాకుల శ్రీకాంత్, చినపంగి నర్సయ్య, మండల నాయకులు చందా చంద్రయ్య, మడ్డి అంజిబాబు, గుజ్జం గోపాల్‌రెడ్డి, భొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీద రాములు, మోదుగు వెంకటరెడ్డి, డాంగే, వినోద్ కుమార్, సైదా, స్వరాజ్యం, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్ పై అసత్య ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం తిరుగుతూ నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందుతున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై కక్షపూరితంగా కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు అసత్య ప్రచారాలు చేస్తూ, ఎమ్మెల్యేను, కాంగ్రెస్ పార్టీని,నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రసారాలు చేస్తున్న ఛానల్ లను భహిష్కరిస్తామని తుంగతుర్తి నియోజకవర్గం మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా సమస్యలను పరిష్కరిస్తూ పార్టీలకతీతంగా ఆపద వచ్చిందంటే ఆదుకుంటూ నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న తుంగతుర్తి ప్రజా సేవకుడు, అభివృద్ధి ప్రదాత, ఉద్యమ నాయకుడు మందుల సామెల్ పై బీఆర్ఎస్ పార్టీకి తొత్తుగా మారిన కొన్ని మీడియా ఛానల్లు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 300 పైగా ఎల్ఓసిలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సామేలుదని, దాదాపు 500 పైన సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు చెక్కులిప్పించి, ఎటువంటి మెడికల్ అవసరాలు ఉన్న ఎమ్మెల్యే తన సొంత డబ్బులు ఇచ్చి ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వ్యక్తి ఎమ్మెల్యే సామేలు మనస్తత్వమని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇకనైనా అసత్య ప్రచారాలు ఆపాలని లేనిపక్షంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ఛానల్ ను కోర్టుకి ఈడ్చి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు.

కెనాల్‌లో నిమజ్జనానికి అనుమతుల్లేవు

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రానికి సమీపంలో వున్న ఎన్నెస్పీ కెనాల్‌లో వినాయక నిమజ్జనానికి అనుమతులు లేవని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని గణేష్ విగ్రహ కమిటీ సభ్యులు ఈ హెచ్చరికలను స్వీకరించాలని చెప్పారు.విగ్రహాలను మీ గ్రామాల్లోని చెరువుల వద్ద నిమజ్జనం చేసుకోవాలని సూచించారు.

అన్నదానం పుణ్యకార్యం

నవతెలంగాణ-కోదాడటౌన్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్ 17వ వార్డులో బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తవరపు పాండురంగారావుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బత్తినేని హనుమంతరావు, భూసాని మల్లారెడ్డి, హరి ప్రసాద్,కేతిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, మల్లికార్జున్, వీరారెడ్డి,శ్రీనివాసరెడ్డి,వల్లూరి సుబ్బారావు, అఖిల్, పత్తిపాక కృష్ణ, పవన్‌రెడ్డి, అజయ్, సాయి, మాధవరావు, ఉప్పుగండ్ల శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

- ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

నవతెలంగాణ-కోదాడటౌన్

గణేష్ నిమజ్జనం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. శనివారం కోదాడ పెద్దచెరువు వద్ద వినాయక నిమజ్జనస్థలాన్ని ఆయన పరిశీలించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు.చెరువు వద్ద నీటి ప్రమాదాలు జరగకుండా అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,సీఐలు, ఎస్సైలు ఉన్నారు.



అన్నదానంతో ఆత్మ సంతృప్తి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అన్నదానంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని మండలపరిధిలోని లింగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గొల్ల బాజారులో గణపతిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం దొంగరి గోపికృష్ణ సొంత ఖర్చుతో నిర్వహించబడుతున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు యూత్ సభ్యులు గోపికృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జూకురి గాంధీ, దొంగరి రత్నమాల, యూత్ సభ్యులు లింగయ్య, మణి, రాజు, నాగయ్య, నవీన్, సైదులు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | సెప్టెంబర్ 15, 2024 | www.navatelangana.com

మదర్‌డెయిరీ చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాంరెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి జిల్లాల మదర్‌డెయిరీ చైర్మెన్‌గా గుడిపాటి మధుసూదన్‌రెడ్డిని శనివారం హయత్ నగర్‌లోని మదర్‌డెయిరీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఆయన్ను మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు రామిడి రాంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. రైతుల పక్షాన నిలబడుతూ సంస్థను కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మెన్, మదర్‌డెయిరీ డైరెక్టర్లకు శాలువాతో ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం, మదర్ డెయిరీ డైరెక్టర్లుగా ఎన్నికైన గుడపాటి మధు సూదన్‌రెడ్డి, బత్తుల నరేందర్‌రెడ్డి,కళ్ళేపెల్లి శ్రీశైలం, పుప్పాల నరసింహులుకు, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైన అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో శనివారం శాలువాలతో సన్మానించారు.హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కోంద్రాజు వెంకటేశ్వరరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి సురేష్, కర్రె అజయ్, ఎండిమగ్బుల్, తీరుపల్లి నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి సీతారాం ఏచూరి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం యావత్ భారత రాజకీయాలకు తీరనిలోటని వామపక్ష ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటి గొప్ప నాయకుల్ని కోల్పోయామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన నిర్వహించిన ఏచూరి సంతాప సభకు హాజరై మాట్లాడారు.భారతదేశ రాజకీయాలను గాడిలో పెట్టడంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయడంలో సీతారాం ఏచూరి పాత్ర గొప్పదన్నారు.అప్పటి సంకీర్ణ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ కాలంలో ప్రభుత్వానికి రాజకీయ విధానం పట్ల అవగాహన కల్పించిన గొప్ప మేధావి అని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పేద, మధ్యతరగతి ప్రజల జీవన పరిణామాలు దృష్టిలో పెట్టుకుని యూపీఏ ప్రభుత్వానికి కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామీణ



ఉపాధి హామీ చట్టం ఉపయోగపడాలని రాజకీయ తీర్మానాన్ని తీసుకురావడంలో, సమాచార హక్కు చట్టం అమలు చేయడంలో, గిరిజన హక్కుల చట్టాలను తీసుకురావడంలో సీతారాం ఏచూరి పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. అనేకమంది మహా నాయకులు ఏచూరి నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు నడిపారని నేటితరం నాయకులకు ఏచూరి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు.సీతారాం ఏచూరి స్ఫూర్తితో మతోన్మాదం, ఫాసిజానికి వ్యతిరేకంగా దేశంలో పేద మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉధృత పోరాటాలు నిర్వహించి ఏచూరి ఆశయాలను సాధించే దిశగా ప్రయాణం చేస్తామని తెలిపారు. ఈ సంతాప సభలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరు బాలరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహాచారి, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, మద్దెపురం రాజు, ముక్కెర్ల యాదయ్య, గడ్డం వెంకటేష్, వనం ఉపేందర్, బోలగాని జయరాములు, రాగిరు కిష్టయ్య, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, పగడాల శివ, మేకల బాలు, ఏదునూరి మల్లేశం, బోడ భాగ్య, లలిత, నాగమణి, తడకమోహన్, పల్లె మద్దుకృష్ణ, ఎల్ అరుణ, సురేందర్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీని వెంటనే ప్రారంభించాలి

- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురంరాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT23F Ticket No.35 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.103/2018 and date on 02-05-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.8,757-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 24-09-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 152 OF 2024
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Gunja Nagamani, W/o. Guruvaiah, age about 47 years, Occ: Business, R/o. H.No.19-994, Nagarjana Nagar, Miryalaguda Town, Nalgonda District-508207.
2.Kotha Gopi Krishna, S/o.Kalappa age about 37years, Occ: Business, R/o. H.No.3-76/1, Sagar Raod, Venkatadripalem Village, Miryalaguda Town, Nalgonda District-508207.
3.Gunja Maruthi, S/o. Guruvaiah, age about 32 years, Occ:Business, R/o. H.No.19-994, Nagarjana Nagar, Miryalaguda Town, Nalgonda District-508207.
...Defendants/Opponents /Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT26F Ticket No.08 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.186/2018 and date on 02-07-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.13,337-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 24-09-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 134 OF 2024
Between:-
M/s.KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Laxmimalla Pichaiah, S/o. Pedda Nagaiah, Age about 54 years, Occ: Work Inspector, R/o.H.No.1-2-270/ 103/3, V.T Colony, Suryapet Town and District-508213.
2.Vutkuri Naga Laxmi, W/o. Chandraiah, Age about 34 years, Occ: Work Inspector, R/o.H.No.1-4-2 49/102/2/3/1/21/1, Balaji Nagar, Suryapet town and District-508213.
3.Anthati Venkanna, S/o.Laxmaiah, Age about 53 years, Occ: Work Inspector, R/o.H.No.1-7-195/12/2, Srinagar Colony, Suryapet town and District-508213.
4.Mali Sree Ramulu, S/o.Parushu ramulu, Age about 46 years, Occ: Work Inspector, R/o.H.No.1-249/103/ 5/2/3, Balaji Nagar, Suryapet town and District-508213.
...Defendants/Opponents /Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT01P Ticket No.15 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.479/2017 and date on 27-11-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.5,076-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 24-09-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 153 OF 2024
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.REDDIPALLY INDIRA W/o. LINGAIAH , Age about 42 years, Occ:BUSINESS, R/o. H.No. 1-7-155 /2,KUMMARI BAZAR, SURYAPET TOWN & DIST-508213.
2.REDDYPALLI LINGAIAH S/o. VENKAIAH , Age about 49 years, Occ:, Lab Tecchnician, R/o.1-7-155/ 2,KUMMARI BAZAR,SURYAPET TOWN & DIST-508213
3.MADDELA LAXMAIAH , S/o. VENKATESHWALU, Age about 47years, Occ Lab Tecchnician , R/o.1-1-450,NEHRU NAGAR, SURYAPET TOWN & DIST-508213
...Defendants/Opponents /Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT29F Ticket No.16 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.114/2019 and date on to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.27,412-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 24-09-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 133 OF 2024
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.RACHAKONDA NAVEEN, S/o. KANAKAMALLU , Age 42 years, Occ: BUSINESS, R/o.H.No.1-1-45 /1/9 THALLAGADDA, SURYAPET TOWN & DIST-508213.
2.RACHAKONDA RAMBABU, S/o. KANAKAMALLU, Age about 25yrs, Occ:BUSINESS, R/o. H.No.1-1-45/ 1/G, THALLAGADDA, SURYAPET TOWN & DIST-508213.
3.MANCHUKONDA GOPINATH, S/o.KRISHNA , Age about 32 yrs, Occ:BUSINESS, R/o.2-6-227, RAPOLU GODI BAZAR, SURYAPET TOWN & DIST-508213.
4.GARRE LAKSHMI NARAYANA, S/o.KRISHNA MURTHY, Ageabout 39yrs, Occ: CALL INCHARGE, R/o. 1-2-205, SHANKAR VILAS CENTER, SURYAPET TOWN & DIST-508213.
...Defendants/Opponents /Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT23F Ticket No.13 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.103/2018 and date on 02-05-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.34,864-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 24-09-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 155 OF 2024
Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Yaggadi Sandhya, W/o.Murali Manohar, Age about 49 years, Occ: Business, R/o. Annaram (V), Penpahad (M), Suryapet District-508213.
2.Mekapothula Narender , S/o.Rama Chakram , Age about 46 years, Occ:RTC Driver-237626,R/o.H.No.7-66, Annaram (V),Neruducherla (M),Suryapet District-508218.
3.Nakka Yadagiri , S/o.Venkaiah, Age about 46 years, Occ:RTC Driver-238563, R/o.H.No.9-46,Annaram (V), Neruducherla (M),Suryapet District-508218.
4.Ithaboina Purushotham , S/o. Lingaiah, Age about 51 years, Occ: RTC Driver-211961, R/o.H.No.6-10, Nagulapti ,Annavaram,Nerducherla (M),Suryapet District-508218.
5.Yaggadi Venkata Ranga Prasad , S/o.Ramanadham , Age about 50 years, Occ:Teacher, R/o.H.No.Beside S.P.Office,Hunumanngar,Suryapet Town & District-508213.
...Defendants/Opponents /Respondents.
Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT05J Ticket No.11 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.182/2018 and date on 28-06-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.26,898-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 24-09-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.
DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

మండలంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన రాయుడు లక్ష్మీకి వైద్యఖర్చుల నిమిత్తం భోగవెల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మెన్ భోగవెల్లి వెంకటరమణచౌదరి శనివారం బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా గ్రామంలో అనారోగ్యానికి గురైన మల్లవరపు సత్యనారాయణ వైద్య ఖర్చుల కోసం రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు వెంకరమణచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగార్జునచారి మాతృమూర్తి మృతి

నవతెలంగాణ- మిర్యాలగూడ రురల్



పట్టణ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు అన్నభీమోజు నాగార్జునచారి మాతృమూర్తి అన్నభీమోజు గోవిందమ్మ (80) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధనావత్ చిట్టిపాబునాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చౌగాని భిక్షంగౌడ్, చింతల వెంకటేశ్వర్లు, నాయకులు చామర్తి వెంకటేశ్వర్లు, వినోద్‌నాయక్, అఖిల్‌నాయక్‌లు గోవిందమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేస నివాళులర్పించారు. కాగా నేడు గోవిందమ్మ అంత్యక్రియలు నిర్వహించనున్నందున పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో గోవిందమ్మ అంతిమయాత్రలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు.

దోమల నివారణపై అవగాహన

నవతెలంగాణ-మునగాల

మండలంలోని నర్సింహులగూడెంలో శనివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డెంగ్యూ నివారణపైలింగం రామకృష్ణ గ్రామంలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను పరిశీలించి మాట్లాడారు.పరిసరాల పారిశుద్యం , దోమల నివారణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రతి ఒక్క రు పరిశుభ్రంగా ఉంటూ రోగాల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు. మరుగుదొడ్లనే వాడాలని,మల విసర్జన బయట చేయరాదని సూచించారు.గ్రామంలో ఆశావర్కర్లతో ఫీవర్ సర్వే నిర్వహించి మందుల ను పంపిణీ చేశారు.దోమల నివారణ కోసం నీటిగుంతలో ఆయిల్ బాల్స్ వేశారు.మురుగు కాలువల్లో టెమీఫాస్ ద్రావణాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో పిచికారీ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్‌రాజు,ఏఎన్ఎం పద్మ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, ఆశావర్కర్స్ లక్ష్మి,సుధారాణి, విజయలక్ష్మీ, పాల్గొన్నారు.



విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన ప్రిన్సిపాల్, ఏఎన్ఎం ను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

మద్దిరాల కేజీబీవీ లో ఆరవ తరగతి చదువుతున్న గీతిక ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఏఎన్ఎం వెంకటమ్మ , ప్రిన్సిపల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని యస్.ఎఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రి లో విద్యార్థిని పరామర్శించి తల్లిదండ్రులతో మాట్లాడిన అనంతరం ఆయన మాట్లాడారు.గత కొన్ని రోజులుగా విద్యార్థిని గీతికను ఏఎన్ఎం నువ్వు క్లాస్ లీడర్ గా ఉండొద్దని తమ బంధువుల అమ్మాయి మాత్రమే ఉండాలని వేధిస్తుందని విమర్శించారు. టాబ్లెట్ల కోసం వెళ్ళినప్పుడు ఇవ్వకుండా చెంపల మీద గీతిక ను ఏఎన్ఎం వెంకటమ్మ కొట్టిందన్నారు. విద్యార్థిని తమ తండ్రికి చెప్పి ఏఎన్ఎంతో మాట్లాడించిన ప్రయోజనం లేదన్నారు. విద్యార్థిని తండ్రి మాట్లాడిన దగ్గర నుండి ఇంకా గీతికను టార్గెట్ చేసిందని ధ్వజమెత్తారు. ఈ విషయంపై విద్యార్థిని గీతిక పలు మార్లు ప్రిన్సిపాల్ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందించలేదని ఆయన తెలిపారు. దీని ద్వారా మనస్థాపానికి చెందిన విద్యార్థిని పాఠశాల భవనంపై దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. శుక్రవారం ఉదయం విద్యార్థిని ఈ చర్యకు పాల్పడగా , ప్రిన్సిపల్ ,సిబ్బంది అసలు విషయాన్ని దాచి వాటర్ నల్లా వద్ద విద్యార్థిని కాలు జారిపడిందని అబద్ధం చెప్పి ఏరియా ఆసుపత్రికి తరలించారని మండిపడ్డారు. తల్లిదండ్రులకు కూడా తప్పుడు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. కలెక్టర్ విద్యార్థినిని పరామర్శించడం సంతోషమే కానీ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని గీతికకు మెరుగైన చికిత్స అందించి భవిష్యత్తును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్, అక్కినపల్లి వినయ్, సుమన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీలో ఘనంగా హిందీ దివస్

నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు స్వతంత్ర సంగ్రామంలో హిందీ భాషా పోషించిన పాత్ర, హిందీ జాతీయ భాషగా గుర్తింపబడటానికి గల ఆవశ్యకత, కారణాలు గురించి తెలిపారు. మనమందరం హిందీ భాష నేర్చుకోవాల్సిన అవసరం గురించి ఆయన వివరించారు.ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఎండి నజీరుద్దీన్, కృష్ణయ్య, రాధిక, విజయ కుమారి, పుల్లీ బేగం, సంధ్యా రాణి, యాదయ్య, యాదగిరి,గణేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలో ఆరెగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం హిందీ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు కె రేవతి హిందీ భాష ప్రాముఖ్యతను, సులభంగా హిందీ నేర్చుకునే మేలుకోవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల చేత హిందీ టీఎల్ఎంను తయారు చేయించి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే రేవతి, ఉపాధ్యాయులు సత్యపాల్, అరుణ, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహించిన ఐలేటి లక్ష్మమ్మ పదవి విరమణ పొందడంతో శనివారం పాఠశాలలో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసి ఆమెకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గురువా రావు పాల్గొని మాట్లాడుతూ లక్ష్మమ్మ సేవలు మరువలేవని ఆమె సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మల్లికార్జున రావు గారు లక్ష్మమ్మ గారి సేవలు కొనియాడుతూ పదవి విరమణ తర్వాత పరిపూర్ణంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎస్కే రంజాన్, నక్క యుగంధర్, జింకల సత్యనారాయణ, కే అరుణ్‌కుమార్, నల్లపు యాదగిరి, ఎస్కే ఫాతిమా, ఫిజికల్ డైరెక్టర్ నిర్మల, రమేష్, యాదయ్య, పదవి విరమణ పొందిన లక్ష్మమ్మ, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

దేవాలయం నిర్మాణానికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని ఊట్కూరు గ్రామంలో శివాంజనేయ దేవాలయం పునఃనిర్మాణం నకు గ్రామం లోని భక్తులు, ప్రజలు అందరు సహకరించాలని గ్రామ పెద్దలు తీర్మానణించారు. శనివారం దేవాలయం పునరనిర్మాణ కమిటీ అధ్యక్షులు రంగు ముత్యంరాజు అధ్యక్షతన గ్రామం లోని మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అన్నీ కుల సంఘాల పెద్దలతో దేవాలయం ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ ఆర్థిక వనరుల సమీకరణకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు భూపతి యాదయ్య, అన్నెబోయిన సుధాకర్, వేముల అశోక్, వేముల లింగయ్య, గ్రామ పెద్దలు వేముల రాంచంద్రు, బిష్మా రెడ్డి, కుర్ర లింగయ్య, రావుల రామచద్రయ్య, వేముల ఇద్దయ్య,పరుశరాములు, కప్పల నారాయణ, మేడిపల్లి వెంకన్న, శేఖరయ్య, అక్కెనాపెల్లి సైదులు, శీలం శంకర్, వేముల సోమయ్య, బండారు అంబరేష్, రావుల శ్రీను, సత్తయ్య, పాకాల సతీష్, మినయ్య, రామలింగయ్య తో పాటు దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ప్రజ్ఞ యూత్ గణనాధుని వద్ద కుంకుమ పూజలు

నవతెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డులో ప్రజ్ఞ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద శుక్రవారం రాత్రి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజలలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ యూత్ ప్రతినిధులు బండమీది శంకర్, వంగాల కర్ణకర్ రెడ్డి, తర్నోజు శ్రవణ్, మాకం రజినీకాంత్, వంగాల నర్సిరెడ్డి, రెడ్డి పల్లి సతీష్, కొల్లోజు భార్గవ్, రెడ్డిపల్లి శివ, పానగంటి శ్రవణ్, మైలాపురం మహేష్, దుర్గ ప్రసాద్, ఉదయ్, శివ,రామకృష్ణ పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణంలోని వీటి కాలనీలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

మంగళపల్లి గ్రామంలో..

మండలంలోని మంగళపల్లి గ్రామంలో గౌడ సంఘం కార్యాలయం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తజన మండలి, కమిటిసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల నాయకుల అరెస్ట్ పట్ల ఖండన

నవతెలంగాణ-నకిరేకల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాంతం కరకగూడెం బూటకపు ఎన్ కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు, సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితర 11 మంది హక్కుల సంఘ%శీ% నాయకులను మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని అఖిల భారత రైతు- కూలీ సంఘం (ఏ.ఐ.కె.యం.ఎస్) నల్లగొండ జిల్లా కమిటీ ఖండిస్తున్నదని జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి తెలిపారు. ఈ చర్యను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు.

తెలంగాణ సాయుధ పోరాటం చెదరని చరిత్ర

- సీపీఐ జిల్లాకార్యదర్శి నెల్లికంటి సత్యం



నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ సాయుధ పోరాటం చెదరని చరిత్ర అని సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయిందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పేదల హక్కుల కోసం నైజం రాచరిక వ్యవస్థ నిర్మూలన నైజం సంస్థానం విలీనం కోసం జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటం 76వ వార్షికోత్సవాలను ఘనంగా జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య చారి, ప్రజానాట్యమండలి అధ్యక్షులు జనం పాట జగన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి ఎస్ రమేష్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు ఊరు పక్క వెంకటయ్య, పాల్గొన్నారు.

దేవరకొండ: నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు.ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా శనివారం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ పోరాట వారోత్సవాల లో పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీ పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకమాడుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ , గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్, బొడ్డుపల్లి వెంకటరమణ, దేపా సుదర్శన్ రెడ్డి, నూనె రామస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్, తూం బుచ్చిరెడ్డి, శ్రీరామదాసు కనకాచారి,బొల్లె శైలేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,కిన్నెర యాదయ్య, నీలా వెంకటయ్య,నాగవరం వెంకటేశ్వర్ రావు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయాలి: టీడీపీ

నవతెలంగాణ-వేములపల్లి

చంద్రబాబు నాయుడు పై నిరాధార ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, సహకార సంఘం చైర్మన్ జడ రాములు యాదవ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ,కాంగ్రెస్ మధ్య గోడవలను తెలుగుదేశం పార్టీ అధినాయకుడు పై ఆరోపించడం సరైంది కాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశంపై కౌశిక్ రెడ్డి చేస్తున్న నిరాధార ఆరోపణలకు తగిన గుణపాఠం తప్పదు అన్నారు. టిఆర్ఎస్ గ్రేటర్ హైద్రాబాదులో సెటిలర్స్‌కి టికెట్లు ఇచ్చి శాసన సభ్యులుగా గెలిపించి ప్రాంతీయ విభేదాలు సృష్టించడం సిగ్గుచేటున్నారు. దీనిపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించి దేశ సార్వ భౌమాధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయాలని, శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి జానీ మియా, నాయకులు ఎస్.కె రసూల్ ,అనంతరెడ్డి, జడ మల్లేష్, దైద రాజు, వి రమేష్ ,జి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-చిట్యాల

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో వినాయకుని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో శనివారం వినాయకుని శోభాయాత్ర సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగించడం వల్ల ఏర్పడే పరిణామాల గురించి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి విద్యార్థులు కరపత్రాలు, ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్ ధర్మా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె శ్రీధర్ ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



హోంగార్డును సన్మానించిన ఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో హెూం గార్డ్ గా పనిచేస్తున్న మీసాల సీతారాములు తన 33 సంవత్సరాల సర్వీస్ ను పూర్తి చేసుకోగా పదవి విరమణ సందర్భంగా నల్గొండలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ శుక్రవారం సీతారాములను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్పీ ప్రభుత్వ వాహనం ఇచ్చి సీతారాములు గ్రామమైన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మలచెరువు వద్ద గల తన ఇంటి వరకు పంపించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

నవతెలంగాణ-చింతపల్లి



ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం ఆరు 6 గ్యారంటీలను... అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఆ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని కురుమేడు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గృహ జ్యోతి సబ్సిడీ ప్రొసీడింగ్ లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో కని విని ఎరిగినటువంటి రైతు రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. రైతుల సంక్షేమం చెప్పి రైతులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు.. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని, . బాలునాయక్ కు మంత్రివర్గ విస్తరణలో గిరిజన మంత్రి ఇచ్చినట్లయితే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురుమేటి బజారుఏకుల జంగయ్య,గునిగంటి కృష్ణయ్య, గౌని జైహింద్, కొప్పుల రాములు, అలవాల రాఘవులు, గోరటి యాదయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనలో ప్రత్యేక అనుభవం

నవతెలంగాణ -పెద్దవూర

ఈ రోజుల్లో విద్య అనేది అభ్యాసకుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకునే అంశంగా అభివృద్ధి చెందింది. ఇకపై తరగతి గదుల్లో నాలుగు గోడల మధ్యకే పరిమితం కాకుండా దాటిపోయింది. తరగతి గది వెలుపల విద్య అనేది తరగతి గదితో పాటు సెట్టింగ్‌లలో బోధన ,అభ్యాసాన్ని సూచిస్తుంది. ఇది అభ్యాసకులను బయటికి తీసుకురావడం,వారికి విద్యాపరంగా ప్రయోజనకరమైన, వినోదభరితమైన, వృత్తి పరమైన కార్యకలాపాలను అందించడంపై దృష్టి పెడుతుంది.అందులో భాగంగా క్షేత్రస్థాయి సందర్శనతో విద్యార్థుల్లో నైపుణ్యం, మెళకువలు నేర్చుకోవడంతో పాటు ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని దేవరకొండ బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెబాక పేర్కొన్నారు. శనివారం దేవరకొండ బాలికలజెడ్పీ ఉన్నత పాఠశాల 9, 10 తరగ తుల నుంచి సుమారు 65 మంది విద్యార్థినులతో పాటు వృత్తి విద్యా ఉపాధ్యాయురాలుఅనిత, శ్రీలత పెద్దవూర మండలం కేంద్రం లోని విశ్వానాథ జిన్నింగ్ మిల్లు ను కేంద్రాన్ని సందర్శించారు. ఇందులో క్షేత్రస్థాయి సందర్శనలో బొగుమల ఎంటర్ ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ టైలరింగ్,ఒకేషనల్ కోర్స్ పై విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక అవగాహన కల్పించారు. వృత్తి విద్య లో మెళకువలు నేర్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈ వృత్తి విద్యా నిజ జీవితంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

పర్వతగిరిలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ- క్లాక్ టవర్

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కనగల్లు మండలం పర్వతగిరి గ్రామంలో దుబ్బ కాలనీ వాసులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేనగాని రమేష్, చేనగాని రాము, చేనగాని లక్ష్మణ్,చేనగాని బిక్షం,చేనగాని యాదగిరి,చేనగాని సత్యనారాయణ,చేనగాని కృష్ణయ్య, పగిడిమర్రి యాదగిరి, కారింగు శంకర్, పగిడిమర్రి సైదులు, కారింగు రాజు, బక్క నాగరాజు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యువతను ఏకం చేసిన జిట్టా బాలకృష్ణారెడ్డి

- తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర
- మూసీప్రక్షాళనకోసం పాదయాత్ర
- 106 గ్రామాలలో వాటర్‌ప్లాంట్లు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజల అభివృద్ధి,యువత బాగోగులు కోసం జీవితాంతం రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి జిట్టా బాలకృష్ణారెడ్డి .వివేకానంద యువజన సంఘం స్థాపించి రాష్ట్రస్థాయిలో యువజన సంఘాలసమితిని ఏర్పాటు చేసి పది సంఘాలను ఒకే వేదిక పైకి తీసుకొచ్చిన మహనీయుడు జిట్టా 40 ఏండ్లు సుదీర్ఘ పోరాట చేస్తూ వివేకానందుడి బాటలో ప్రయాణించారు.యువతను చైతన్యపరిచి సామాజిక సేవా కార్యక్రమాల చేపట్టారు.ఉచిత ఆరోగ్యం,పేదలకు విద్య,గ్రామీణ క్రీడలు, శ్రమదానం, రక్తదానాలను ప్రోత్సహించారు.స్వయంగా 18 సార్లు రక్తదానం చేశారు. విద్య కోసం చేయూత తన మేనమామ చిమ్ముల రామచంద్రారెడ్డి ఫౌండేషన్ సహాయంతో అమ్మమ్మ తాత పేర్లతో సుమారు రూ.120 కోట్ల వ్యయంతో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించారు




మూసీప్రక్షాళనకు పాదయాత్ర

మూసీ నది ప్రక్షాళన కోసం సుమారు 200 కిలోమీటర్లు ఏడు రోజులు వలిగొండ ప్రాంతం నుండి గ్రామాలు పర్యటిస్తూ హైదరాబాదు వరకు.పాదయాత్ర నిర్వహించారు.మూసీ పరిహారిక ప్రాంతంలో ప్రజలు తాగుతున్న నీటిని చూసి చలించిపోయిభువనగిరి నియోజకవర్గంలో ప్రజలు రక్షిత మంచినీటి కోసం మూడున్నర కోట్ల రూపాయల నిధులతో 106 గ్రామాల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేశారు.వాటర్ ప్లాంట్లను జిట్టా బాలకృష్ణారెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేశారు.2006వ సంవత్సరంలోనే భువనగిరి ప్రాంత ప్రజలకు కేవలం రూ.2 లకే 20 లీటర్ల అందించారు నేటికి ఇంకా కొన్నిచోట్ల జిట్టా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్లు నీరు అందిస్తున్నారు.తెలంగాణ చరిత్ర సంస్కృతిని పరిచయం చేసి తెలంగాణ ఉద్యమానికి ఊపు తీసుకొచ్చిన నేత జిట్టా బాలకృష్ణారెడ్డి మలిదశ ఉద్యమానికి తెలంగాణ సంస్కృతి సంబురాలను జత చేసి కొత్త పుంతలు తొక్కించారు .తెలంగాణ చరిత్ర సంస్కృతి పర్యాటక శిల్పకళావైభవాన్ని చాటి చెప్పేలా తెలంగాణ జాతర్లు, సంబురాలను నిర్వహించి తెలంగాణ ఉద్యమానికి ఊపు తీసుకొచ్చారు.తెలంగాణ ఉద్యమం అంటేతెలియని రోజుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో యువతను ప్రజలను ఒకతాటిపైకి తీసుకొచ్చి భువనగిరి వేదికతో పరిచయం చేసిన ఏకైక వ్యక్తి బాలకృష్ణారెడ్డి.భువనగిరి ఖిల్లాను విద్యుత్‌కాంతుల వెలుగులో ప్రపంచానికే తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, వంటకాలను భువనగిరి నుంచి ఢిల్లీ వరకు పరిచయం చేశారు.భువనగిరిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమానికి ఊపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కింది.నేలకొరిగిన ఉద్యమ కెరటం మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీరోల్ కాలం కలిసి రాక రాజకీయ పదవులు దక్కక చట్టసభలోకి అడుగు పెట్టలేకపోయినా జిట్టా పార్టీలు మారారు.అయినా కలిసి రాని తలరాత ఉమ్మడి నల్గొండ జిల్లా నికార్సైన ఉద్యమ నాయకుడిగా గుర్తింపు ఉద్యమం కోసం ప్రజల బాగోగుల కోసం సర్వం పోగొట్టుకున్న జిట్టా బాలకృష్ణారెడ్డి తన ఊపిరి ఉన్నంతవరకు ప్రజల మధ్యే ఉంటూ బ్రెయిన్ ఇన్‌స్పెక్షన్‌తో కన్నుమూశారు.

సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథ ఆవిష్కరణ

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ముద్రించిన సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక సుధా బ్యాంక్ ఆడిటోరియంలో నిర్వహించారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ మహోత్సవ%శీ% లో నిర్వాహకులుగా గ్రంథ కమిటీ కన్వీనర్ పెద్దిరెడ్డి గణేష్ వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి సారస్వత పరిషత్ నుండి ప్రధాన కార్యదర్శి ఆచార్య జురుచున్నయ్య, పరిషత్ సభ్యులు సిల్మా నాయక్, రింగు రామ్మూర్తి లు హాజరయ్యారు.అనంతరం ఈ గ్రంథంలో తమ వ్యాసాలు ప్రచురితమైన రచయితలు సుమారు 40 మంది కి సన్మానం చేశారు. రెండు సంవత్సరాల కృషితో పెద్దిరెడ్డి గణేష్ కన్వీనర్ గా డాక్టర్ కే. రాందాస్, వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి ,షీలా అవినీతి, గొడితల వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులుగా, వివిధ రంగాలకు చెందిన జిల్లాలోని 40 మంది రచయితల వ్యాసాలతో ఈ గ్రంథం సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించడం హర్షణీయమని పలువురు పేర్కొన్నారు. ఈ గ్రంథం భావితరాలకు పరిశోధకులకు సాహితీ ప్రియులకు, చరిత్రకారులకు, కరదీపిగ్గా ఉంటుందని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు కే వి ఎల్ ,దామరాజు సూర్య కుమార్, సిల్వర్ లింగమూర్తి, సాగర్ల సత్తయ్య ,పెరుమాళ్ళ ఆనంద్ ,సరికొండ నరసింహారాజు, డాక్టర్ రామయ్య పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే విద్యా వ్యవస్థ పటిష్టత

- ఎమ్మెల్సీ అలుగుబెలి నర్సిరెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వ పాఠశాలల బలవపేతంతోనే విద్యావ్యవస్థ పటిష్టత ఏర్పడుతుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు గోన యోగేశ్వరరావు ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులు 18 మంది కనీసం ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా 14 వేల స్కూళ్లలో తరగతులలో విద్యార్థుల సంఖ్య మినిమం లేదని పేర్కొన్నారు.కోదండరామ్, హరగోపాల్, మురళి మెలిసిగా తాను ముఖ్య మంత్రితో విద్యా వ్యవస్థ బలోపేతానికి మాట్లాడాను అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో మూడో తరగతి వరకు పెడదామనడం సరికాదన్నారు. విద్యార్థులని భావిభారత మామూలుగా తయారు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్థితును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడికి ఉంటుందన్నారు. పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనతో అలరించారు.టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, టిఆర్టిపిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, టీఎస్ ,యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దామోదర్ , రాజయ్య మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఆహ్వానితులు సభను ఉద్దేశించి మాట్లాడారు.ఆహ్వానితులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల, సూరేపల్లి నారాయణ, శ్యామసుందరి, ఉపాధ్యాయులు కోటగిరి శేఖర్, కొండ్రమల్లేశం, పసుపులేటి నరేంద్ర స్వామి, రావుల సత్య నారాయణరెడ్డి, హేమలత, జ్ఞాన ప్రసూన, సుధారాణి, స్వర్ణలత, సైదులు, పరమేశ్వరరావు, నరేంద్ర స్వామి, సత్యనారాయణ, రాధిక ,శంకరయ్య, నాగయ్య, మేఘరాజు,వెంకటేష్, రాధిక, రోహిణి ,శ్రీధర్, మల్లేశం, పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో పాడి ఆవు మృతి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని సుంకిశాలకు చెందిన మంగ శ్రీను వ్యవసాయ క్షేత్రంలో రోజు మాదిరిగా పాడి ఆవు మేతకు వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు రైతు శ్రీను తెలిపారు. మృతిచెందిన ఆవు విలువ ఒక లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వ పరంగా రైతును ఆదుకోవాలని పలువురు గ్రామస్థులు కోరారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- జిల్లాలో 38 నిమజ్జన ప్రదేశాలు
- 16న అన్ని విగ్రహాలు నిమజ్జనం పూర్తి చేయాలి
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో గణేష్ నిమజ్జనం ఊరేగింపు ఉత్సవాలకు జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు భద్రత ఏర్పాటు చేసిందని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శనివారం స్థానిక సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద గణేష్ విగ్రహాల నిమర్జనం ప్రదేశాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.ప్రజలు, భక్తులు, ఉత్సవ కమిటీలు పోలీసు వారికి సహకరిస్తూ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట పట్టణంలో మినీ ట్యాంక్ బండ్, సూర్యాపేట రూరల్ పరిధిలో మూసి ప్రాజెక్టు, కోదాడలో కోదాడ పెద్ద చెరువు, అనంతగిరి మండలం పాలేరు వాగు, చింతలపాలెం లో బుగ్గ మాదారం పుష్కర ఘాటు, మట్టపల్లి వద్ద కృష్ణానది, మహంకాళి గూడెం పుష్కర ఘాటు, మండలాలలో స్థానిక చెరువులు తదితర జిల్లా వ్యాప్తంగా 38 నిమజ్జన ప్రదేశాలను గుర్తించినట్లు తెలిపారు. అధికారులు చూపిన విధంగా జాగ్రత్తలు తీసుకొని ఊరేగింపు ఆలస్యం చేయకుండా గణేష్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసు కోవాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా 2700 విగ్రహాలు అనుమతి ఇచ్చామని, జిల్లాలో 16 వ తేదీ రోజున అన్ని గణేష్ విగ్రహాల నిమర్జనం పూర్తి కావాలని, మద్యం తాగి ఇతరులకు అసౌకర్యం కల్పించవద్దని పేర్కొన్నారు. క్రేన్లు, లైటింగ్, నిమర్జనం హెల్పర్స్, గజ ఈతగాళ్లు, శానిటేషన్ ఏర్పాటు చేయాలని ఎస్పీ స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పి రవి, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని మెయిన్‌రోడ్‌పై దుర్గ భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతిహోమం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని అసోసియేషన్ అధ్యక్షులు మరుపాక గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చింతకింది శంకర్, కోశాధికారి చిక్క శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాలోతు శ్రీను, తోట ప్రశాంత్, కొంతంవెంకట్‌రెడ్డి గల్మ రాజేందర్‌రెడ్డి, కస్తూరి నాగరాజు, మైల శ్రీశైలం,బీజన సంతోష్, బీజన మహేష్ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లాకు బాలకృష్ణారెడ్డి జిల్లాగా నామకరణం చేయాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు మలిదశ ఉద్యమ నేత స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా నామకరణం చేయాలని, జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని జిట్టా అభిమాన నాయకుడు వంశీరాజ్ కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణారెడ్డి తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర పోషించాడని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను దేశ రాజధానికి చాటి చెప్పారన్నారు. ఉద్యమం కోసం ఆయన ఆస్తులను దారపోశారని గుర్తు చేశారు.

పౌరహక్కుల నేతలను విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

మణుగూరులో శనివారం ఉదయం అక్ర మంగా అరెస్టు చేసిన పౌరహక్కు ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కే లక్ష్మన్,నారాయణ రావు లను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, ఆలేరు మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. కరకగూడెం బూటకపు ఎన్కౌంటర్‌పై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు,సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితరు లను మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామన్నారు.

ప్రసూతి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి వైద్యసేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక ఆరోగ్య అధికారి ఎల్.చరణ్ నాయక్ సూచించారు శనివారం మండల పరిధిలోని టిక్క తంఎవ గ్రామంలో గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టిక ఆహారం పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గర్భిణులు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉంటూ చిన్నారుల శారీరక ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఝాన్సి ,శాంత , అంగన్వాడి టీచర్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశభాషల్లో హిందీకి ప్రత్యేక స్థానం

నవతెలంగాణ-తుంగతుర్తి

దేశభాషలల్లో హిందీకి ఒక ప్రత్యేక స్థానం ఉందని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని విద్యాభారతి పాఠశాలలో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో వివిధ ప్రాంతాల ప్రజలను ఐక్యమత్యం చేయడానికి హిందీ ఎంతో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. అనంతరం హిందీ బోధిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.మల్లయ్య,డైరెక్టర్ ఎండి.నజీర్,వెంకటగోపాల్,సీనియర్ ఉపాధ్యాయులు అంబటి రమేష్,లింగమూర్తి,ఈరోజి,సురేష్,సరిత, స్వప్న,అనిత,మున్ని, సునీత,ఉమ,రాధ,ఉమ, తదితరులు పాల్గొన్నారు.